BHARATH SAMACHAR DIGITAL

27, డిసెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

# ఛలో కలెక్టరేట్ కి టీయూడబ్ల్యూజే పిలుపు



**భారత్ సమాచార్.నెట్, వనపర్తి జిల్లా :** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నూతన అక్రిడిటేషన్ జీవో 252ను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో ‘ఛలో కలెక్టరేట్’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బక్షి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి దిండి నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త జీవో జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టిస్తోందని, వెంటనే దీనిని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిజిటల్ మీడియాకు తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. శనివారం ఉదయం 10:30 గంటలకు వనపర్తిలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టి, అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

© 2025 Bharath Samachar